@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || గురువారం 29, ఆగస్ట్ 2024 || పేజీలు: 04



# సత్యమేవ జయతే..!

- ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుంది :ఎమ్మెల్సీ కవిత
- కవితకు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు
- సోదరుడు కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 28:

బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం లో బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవితపై పార్టీ శ్రేణులు పూలవర్షం కురి పించాయి. బోకేలు ఇచ్చేందుకు కార్యకర్తలు, మిగతా 2లో..



## ఆత్మ విశ్వాసాలకు ప్రతీక
# తెలంగాణ తల్లి

### సచివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### డిసెంబర్ 9న లక్షలాది మందితో ప్రారంభోత్సవం: సీఎం రేవంత్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 28:

తెలంగాణ దర్పం, పోరాట స్ఫూర్తి ఉట్టిపడేలా, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దొరతనానికి ప్రతీకగా కాకుండా ప్రజలు తమ కన్నతల్లిని చూసుకున్నంత సంతోషకరంగా తెలంగాణ తల్లి రూపం ఉంటుందని స్పష్టం చేశారు. విగ్రహ నమూనా రూపొందించే బాధ్యతను జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి అప్పగించామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ప్రధాన ద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది సమక్షంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వైభవోపేతంగా జరుపుతామని ప్రకటించారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ ఉండదని తెలంగాణ ఉద్యమం నిరూపించిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ఆవరణలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని దశాబ్ది వేడుకల మిగతా 2లో..

## రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షించేలా ఉండాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## అక్కరకు రాని వాళ్ల బొమ్మలు
# తొలగిస్తాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

➢ వివరాలు 02లో..



## శంషాబాద్‌లో ఝాన్సీరెడ్డికి
# ఘన స్వాగతం

- పూలబొకేతో స్వదేశాను గమన శుభాకాంక్షలు తెలిపిన ఫోకస్ టీవీ ఎడిటర్ మహంకాళి తరుణ్..
- వేలాదిగా తరలివచ్చిన పాలకుర్తి ప్రజలు



ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (హైదారాబాద్)-ఆగస్టు 29:

గురువారం తెల్లవారుజామున శంషాబాద్ విమానాశ్రయంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి విదేశీ మిగతా 2లో..



# ప్రభుత్వ వైద్యశాలలో పేదవాడికి అందని ద్రాక్షగా వైద్యం

- సీజనల్ వ్యాధుల పట్ల అశ్రద్ధ వహిస్తున్న వైద్యాధికారిణి
- ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది కొరత
- అందుబాటులో లేని అన్ని రకాల మందులు
- ప్రతిరోజు వందల్లో రోగులు




(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్ట్ 28:

బోనకల్ రాష్ట్రం లోని ప్రతి పౌరుడికి విద్య వైద్యం ఉచితంగా అందించినప్పుడు ఆ రాష్టం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో ప్రభుత్వాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ వైద్యశాలలను ఏర్పాటు జరిగింది. కానీ అలా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యశాలలో పేదవాడికి వైద్యం అందని ద్రాక్ష గాని మిగిలిపోతుంది. చాలాసార్లు ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం అందక పలువురు మృత్యువాత పడిన సంఘటనను చూసే ఉన్నాం. ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో వందల్లో రోగులు ప్రభుత్వ వైద్యశాలలకు క్యూ కడుతున్నారు. అలా జ్వరనపడ్డ బాధితులకు ప్రభుత్వ వైద్యులు సరైన వైద్యం అందించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు హాస్పటల్ సిబ్బంది సరైన వైద్యం అందించడం లేదని రోగులు వాపోతున్నారు. తాము నాలుగు ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నామని తమ దగ్గరకు వెళ్తే కనీసం బిపి చెక్ చేయడం కానీ జ్వర ఎంత ఉందని చెక్ చేయడం కానీ లేకుండా ఏదో తూతూ మంత్రంగా రెండు రకాల టాబ్లెట్లు ఇచ్చి పంపిస్తున్నారని అవి తగ్గకపోవడంతో వారు ప్రవేట్ హాస్పిటల్స్ కు వెళ్లి కి ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. గ్రామాల్లో ప్రాథమిక చికిత్స అందించే ఆర్ఎంపీ డాక్టర్లను వైద్యం చేయవద్దని ప్రభుత్వం షరతులు విధించిన నేపథ్యంలో చాలామంది పేద రోగులకు ప్రభుత్వ వైద్యమే శరణంగా మారింది.

### కనీస సౌకర్యాలు కరువు: గండు సైదులు (రావినూతల మాజీ ఉప సర్పంచ్)

జ్వరంతో బాధపడుతున్న నేను రెండు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లానని అక్కడ సిబ్బంది కనీసం నాకు బీపీ చూడటం కానీ జ్వర పరిమాణం ఎంత ఉంది అని చూడటం కానీ చేయలేదని ప్రస్తుతం నడుస్తున్న సీజనల్ వ్యాధుల ప్రకారం డెంగ్యూ చికెన్ గున్యా లాంటి పరీక్షలు కూడా చేయకుండా,ఎదో ఒక రకం రక్త పరీక్ష చేసి రెండు రకాల టాబ్లెట్లు ఇచ్చి పంపించారని ఆ టాబ్లెట్ల వల్ల జ్వరం తగ్గకపోవడంతో ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళగా అక్కడ చేసిన పరీక్షల్లో చికెన్ గునియా ఉన్నట్టు తేలిందని, బోనకల్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులను అసలు పట్టించుకోవటం లేదని దీనిపై ఉన్నత అధికారులు దృష్టి పెట్టి ప్రతి ఒక్క రోగికి నాణ్యమైన వైద్యం అందించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రతి ఒక్కరికి వైద్యం అందిస్తున్నాము: డాక్టర్ స్రవంతి

ఇదే విషయంపై ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతిని వివరణ కోరగా ప్రస్తుతం రోజుకు 100 నుంచి 150 మంది రోగులు వైద్యం నిమిత్తం హాస్పిటల్ కి వస్తున్నారని, వారందరికీ వైద్యం అందిస్తున్నామని ప్రస్తుతం హాస్పిటల్లో సరిపడా సిబ్బంది కూడా లేరని, కొన్ని రకాల మందులు కూడా లేవని తెలిపారు.



# మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దు

- విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుంది
- ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలి: సీపీ సుధీర్ బాబు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:




పోచారంలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల 2024–25 నూతన బ్యాచ్ ఓరియెంటెషన్ కార్యక్రమంలో సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ.. విద్యార్ధుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని సూచించారు. విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం, ఈవ్ టీజింగ్, ధూమపానం, వంటి దురలవాట్ల మీద పోరాటం చేసేలా ప్రేరణ కల్పించారు. రాచకొండ పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను సీపీ వివరించారు మరియు ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్‌లను స్నేహితులుగా భావించి వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని సీపీ విద్యార్థులకు సూచించారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిపి మల్కాజిగిరి, శ్రీ చక్రపాణి, పోచారం ఐటీసీ పి.యస్ ఇన్స్పెక్టర్ రాజు, కాలేజీ ప్రిన్సిపాల్ శివా రెడ్డి, సిఇఒ, హెచ్ఓడి లు, సుమారుగా 3000 మంది విద్యార్థులు వారి తల్లితండ్రులు హాజరయ్యారు.

# కొండారెడ్డిపల్లి బ్రాంచ్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ..

– వనపర్తి పోస్టల్ సూపర్డెంట్ భూమన్న

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 28:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను వనపర్తి డివిజన్ పోస్టల్ సూపర్నెంట్ ఎం. భూమన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. తధానంతరం కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా బుధవారం సూపర్నెంట్ భూమన్నతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిన్నాన్న కెవియన్ రెడ్డి, జడ్పిటిసిలు కలిసి గ్రామంలో కొత్తగా పోస్ట్ ఆఫీస్ భవనం అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. కేవీఎల్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి 100 శాతం గ్రామంలో కొత్త పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్ కట్టిస్తామని వనపర్తి సూపరింటెండెంట్ కు మాట ఇవ్వడం జరిగింది. వారికి పోస్ట్ ఆఫీస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వనపర్తి పోస్టల్ ఇన్స్పెక్టర్ నరసింహ , లక్ష్మీ బాయి స్థానిక బిపిఎం రాజు నాయక్, ఏ ఐ జి డి ఎస్ యు డివిజన్ సెక్రెటరీ కృష్ణా నాయక్ , మోహన్ నాయక్, సామ సత్యపాల్ లు పాల్గొన్నారు.






# కెసిఆర్‌కు బుద్ధి రావాలంటే ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

- ఉద్యమకారుల ద్రోహి కెసిఆర్
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

ఫోకస్ న్యూస్, సోమాజిగూడ, కంటోన్మెంట్ ఆగస్ట్ 28:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఉద్యమకారులను పట్టించుకోని కెసిఆర్ కు బుద్ధి చెప్పాలని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశని నిర్వహించారు. పిడమర్తి రవి, ఇనుప ఉపేందర్ లను తెలంగాణ ఉద్యమకారుల సంఘం చైర్మన్ గా, దాసర్ల శ్రీశైలం తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, ఎండి రహీం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా ప్రకటించారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉద్యమకారులకు జరగాల్సిన సంక్షేమం మరియు ఇతర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులకు 250 ఇంటి స్థలం సాధన కోసం పనిచేస్తుందని పిడమర్తి రవి తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించలేదని, ఉద్యమంలో పాల్గొన్న వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఏ విధమైన ప్రభుత్వ ఫలాలు ఉద్యమకారులకు అందలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలనలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తామని మేనిఫెస్టో లో పెట్టి ఉద్యమకారుల సంక్షేమానికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఒక అడుగు ముందుకు వేయడం హర్షనీయం అని, ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి సుముఖంగా ఉందని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులందరికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, పిడుమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులు అంటే కేవలం వారి కుటుంబ సభ్యులు గానే పరిగణించిందని మిగతా ఉద్యమకారులను కనీసం పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులందరికీ సముచిత స్థానం కల్పించి, బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ కుటుంబానికి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమకారుల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బంటు భూమేష్, బోరెల్లి సురేష్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, మీసాల మహేష్, సిరిమల్లె కిరణ్, తిరుపతయ్య, బుంగ జ్యోతి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు నో డీజే పర్మిషన్

– దేవుళ్ళ జీవిత చరిత్రను చిన్నారులకు తెలియజేయండి



– గణేష్ మండపం వద్ద రూల్ పాటించాలి – బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్టు 28:

బోయిన పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, లక్ష్మీనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మండప పర్మిషన్ కొరకు https://policeportal. tspolice.gov.in సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు. అశోక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ... 2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 తర్వాత స్పీకర్లు వినియోగించవద్దని, తెలిపారు. గణేశుడిని నిలబెట్టేవారు నిబంధనలు పాటించి, పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా కరెంట్ కనెక్షన్ కోసం డి.డి అవసరం, మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలని, డిజె లకు అనుమతి లేదు అని, రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి. సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకొని నియమ నిబంధనలు పాటించి, ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, బోయిన్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి మండపాల నిర్వాహకులుకు సూచించారు... ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ లు వి. శివ శంకర్, కె. హేమ, భాగ్యనగర్ ఉత్సావ కమిటీ సభ్యులు వెంకట్ చారి, బాలు, మండప నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.





# స్త్రీని కించపరిచే ప్రతి అహంకారమూ పైశాచికత్వమే

పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండలరావు

(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)
మాజీ ముఖేష్,బోనకల్లు ఆగస్టు 28:

మహిళలను చిన్న చూపు చూసే ప్రతి అహంకారమూ పైశాచిక త్వమేనని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.మంగళవారం రాత్రి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మహిళలపై పైశాచికత్వంకు నిరసనగా పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులు, సమాజం బాధ్యతపై అవగాహన సభ నిర్వహిం చారు. శీలం గౌతమి అధ్యక్షత వహించారు. ప్రభుత్వాలు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేవని తల్లిదండ్రులు, కుటుంబం, సమా జంలోని ప్రతి ఒక్కరూ ఆడవారిపై వివక్ష చూపే భావజాలాన్ని రూపు మాపేందుకు కృషి చేయాలని కోరారు. మంచిని అభినందించడం మేకాదు, చెడును ప్రశ్నించడం పిల్లలకు గట్టిగా నేర్పాలన్నారు. ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ బోడేపూడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలకే గాక సమాజంలో అనేక దుర్మార్గాలకు నేరప్రవృత్తి ప్రధాన కారణం అవుతోందని, ఇది పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నేరప్రవృత్తిని అరికట్టేందుకు రాజకీ యాలకతీతంగా ఐక్యంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయ కులు, మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ భారత్ లో తప్పు చేసేవారికి రాజకీయ మద్దతు లభించడం కూడా మహిళ లపై అఘాయిత్యాలు పెరగడానికి కారణం అవుతుందన్నారు. సిపిఎం నాయకులు కిలారు సురేష్ మాట్లాడుతూ దేశంలో మత విద్వేషం పెంచే ప్రయత్నాలే తప్ప మంచిని పెంచే, దుష్టులను శిక్షించే సంస్కృతి కనుమరుగవుతుండడం మంచిది కాదన్నారు. గ్లోబల్ స్కూల్ టీచర్ దారెల్లి మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలే ప్రయివేటు పోలీసింగ్ ను ఏర్పాటు చేసుకుని స్త్రీలపై అఘాయిత్యాలు అరికట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదర్శ స్కూల్ టీచర్ తోటకూర నాగదుర్గ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గుత్తా శివశంకర ప్రసాద్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా ఈ సమస్యపై పోరాటం చేయాలన్నారు. కొండేటి అప్పారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ సమస్యపై రాజకీయ, కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తే ప్రతి పల్లెలో మంచి భావాలను పెంచడం అసాధ్యం కాదన్నారు. సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కర్ణ కలర్ ల్యాబ్ ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్)–ఆగష్ట్ 28:

పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసినహోకర్ణ కలర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై కర్ణ కలర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహోనూ తన టెక్నాలజీ ఉపయోగించుకొని కస్టమర్లకు అవసరమైన సైజులో ఫోటోలుహోఅందుబాటులో ఉంచి కస్టమర్లను తృప్తిపరిచినప్పుడే మనం ఆర్థిక అభివృద్ధి చెందుతామన్నారు. ఫోటోగ్రఫీ రంగం సము ద్రం లాంటిదని. ఎప్పటికప్పుడు అప్డేట్ లో కావాలన్నారు. షాపు ఏర్పాటుచేసిన కర్ణ ల్యాబ్ యాజమానికరుణాకర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగారెడ్డి ఫోటో సంఘం అధ్యక్షుడు బాలాజీ సతీష్.హోశ్రీనివాస్. నందు. విట్టల్. సిహెచ్ శ్రీనివాస్. తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



# శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం పునః ప్రారంభం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకష్ న్యూస్)
చారకొండ వెంకటేష్, ఆగస్టు 28:

అచ్చంపేట నియోజకవర్గం ఉప్రాబాద్ మండల కేంద్రంలోని నిరంతరంగా ఉండేందుకు ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించడం జరిగింది. ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల తహసిల్దార్ రహుఫ్ బుధవారం ప్రారంభించడం జరిగింది. తాసిల్దార్ తో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ ఉన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రహుప్ మాట్లాడుతూ... ప్రజలకు అనుగుణంగా ఉండేందుకు ఆధార్ సేవలను అందించడం జరుగుతుందని, ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా కోరారు. ఆధార్ కార్డులో మీ అడ్రస్సు మార్పు చేర్పులను చేసుకోవడానికి అందరికీ అనుగుణంగా ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ అచ్చంపేట అధ్యక్షుడు లడ్డు యాదవ్, నరహరి, సర్దార్, విక్రమ్, అంబకోటి, తిరుపతయ్య, ఆధార్ కార్డు నిర్వాహకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


నేటి ఫోకస్ న్యూస్


# చిత్రీకరణ దశలో ముఫాసా: ది లయన్ కింగ్






ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కిస్తున్న 'ముఫాసా': ది లయన్ కింగ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీలకమైన ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పారు. అప్పుడప్పుడు ఈ చల్లని గాలి.. నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే అవి మాయమవుతున్నాయని అంటూ మహేశ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్‌తో మహేశ్ డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ మేరకు మహేశ్ ట్వీట్ చేశారు. 'ముఫాసా'కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోసంగా ఉంది. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్‌ఖాన్, ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. ముఫాసాకు అద్భుతమైన వారసత్వం ఉంది. అడవికి అతడే రారాజుగా ఉంటాడు. ఒక తండ్రిగా ఆ పాత్ర నా మనసుకు చేరువైంది. బాల్యం నుంచి రాజుగా ఎదగడం వరకూ ముఫాసా జీవితం ఎలా సాగిందనే విషయాన్నిఈ సినిమా చెబుతుంది. 2019లో వచ్చిన 'ది లయన్ కింగ్' తర్వాత మరోసారి ఈ పాత్ర కోసం వర్క్ చేయడం ప్రత్యేకంగా ఉంది. మరీ ముఖ్యంగా నా పిల్లలతో కలిసి వర్క్ చేయడం ఆనందంగా అనిపిస్తుందని షారుక్ తెలిపారు.






# డబ్బు, పలుకుబడి రాజకీయ అండ

## చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై గాయని చిన్మయి..

**మళయాల చిత్రసీమలో క్యాస్ట్** కౌచింగ్‌పై జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ పై గాయని చిన్మయి తొలిసారి స్పందించారు. కమిటీ పనితీరును ఆమె ప్రశంసించారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ నిర్ణయం వల్లే ఈ కమిటీ నివేదిక సిద్ధం చేయగలిగిందని చిన్మయి తెలిపారు. రాజకీయ బలం, డబ్బు వల్ల ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిని శిక్షించడం కష్టంగా మారిందని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అభిప్రాయపడ్డారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటివరకూ ఇలాంటిది ఏ పరిశ్రమలోనూ జరగలేదు. ప్రతీ ఇండస్ట్రీలో ఇలాంటి పరిస్థితులు ఉంటాయనేది బహిరంగ రహస్యం. చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులు సాధారణమని అందరూ భావిస్తుంటారు. ఇలాంటి ఘటన జరిగిందని చెప్పినా నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడం లేదు. కొన్నేళ్లపాటు కేసు నడుస్తూనే ఉంటుంది. అధికారం, రాజకీయ బలం, డబ్బు వల్ల వారిని శిక్షించడం కష్టతరంగా మారిందని చిన్మయి తెలిపారు. అనంతరం ఆమె తనకు ఎదురైన పరిస్థితులు గుర్తు చేసుకున్నారు. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించాడని.. అతడి గురించి బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడినందుకు తనకు ఆ పరిశ్రమలో వర్క్ లేకుండా చేశాడని చెప్పారు. కోలీవుడ్‌లో వచ్చిన ఎన్నో చిత్రాల్లో మనసుని హత్తుకునే పాటలు పాడి గాయనిగానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానూ మంచి పేరు తెచ్చుకున్నారు చిన్మయి. విదేశాల్లో ప్రోగ్రామ్ కోసం వెళ్లినప్పుడు గీత రచయిత వైరాముత్తు తనని వేధింపులకు గురి చేశాడని, ఆయన మంచివాడు కాదని మీటూ వేదికగా ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. అతడు చెప్పిన మాటలు విననందుకు తన కెరీర్‌పైనే దెబ్బ కొట్టాడని ఆమె గతంలో ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆ పరిశ్రమ చిన్మయిని బ్యాన్ చేసింది. దాదాపు ఐదేళ్ల బ్యాన్ తర్వాత ఆమె ఇటీవల 'లియో'లో త్రిష పాత్రకు డబ్బింగ్ చెప్పారు. దీనిపై ఆనందం వ్యక్తంచేశారు. మూవీ మేకర్స్‌కు ధన్యవాదాలు చెబుతూ పోస్ట్ పెట్టారు.



# ఫన్ ఎంటర్‌టైనర్‌గా సుందరకాండ

నారా రోహిత్ హీరోగా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సుందరకాండ' సందీప్ పిక్చర్ ప్యాలస్ పతాకంపై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వృతి వాఘని కథానాయిక. సెప్టెంబర్ 6న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసింది. 'నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను' అని నారా రోహిత్ చెబుతున్న డైలాగులు అలరిస్తున్నాయి. ఇటీవల ప్రతినిధి 2 సినిమాతో మంచి విజయం అందుకున్న నారా రోహిత్ మరో క్రేజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సుందరకాండ' వృతి వాఘని కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా సెప్టెంబర్ 6న ప్రేక్షకుల విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. ఇక టీజర్ చూస్తే.. నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను.. అంటూ తన దరిద్రమైన పాత్రను వ్యంగంగా రివీల్ చేశారు మేకర్స్. నారా రోహిత్ చాలా రోజుల తర్వాత ఫన్ ఎంటర్‌టైనమెంట్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్, ÷ం గణెళిష్, అభినవ్ గోమతం, విశ్వంత్, రూపా లక్ష్మి , సునైనా , రఘు బాబు , అమృతం వాసు , అదుర్స్ రఘు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా.. ప్రదీష్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ. రోహన్ చిల్లాలే ఎడిటింగ్. ప్రొడక్షన్ డిజైన్: రాజేష్ పెంటకోట.